క్లుప్తంగా

రైతులకు అవగాహన



వీడియో కాన్ఫరెన్స్‌లో రైతులు, అధికారులు

ఇబ్రహీంపట్నం: రైతులు వరిలో నేరుగా విత్తే పద్ధతులపై శాస్త్రవేత్త అసిస్టెంట్ ప్రొఫెసర్ రజిత అవగాహన కల్పించారు. మండలకేంద్రంలోని రైతు వేదికలో రైతు నేస్తం కార్యక్రమంలో భాగంగా మంగళవారం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా రైతులకు వివరించారు. దమ్ము చేయకుండ వరివిత్తనాలు విత్తడం, దమ్ము చేసిన పొలంలో వరి విత్తనాలను వెదజల్లి గాని, లేదా డ్రమ్ సీడర్‌తో విత్తడం వంటి అంశాలపై అవగాహన కల్పించారు. మామిడి పండ్లసాగులో పండు, ఈగ, యాజమన్య పద్ధతుల గురించి మామిడి పండు కొత, కొతల అనంతరం చేపట్టవలసిన యాజమాన్య పద్ధతుల గురించి ఉద్యానవన శాస్త్రవేత్త వివరించారు. కార్యక్రమంలో ఏవో దీపిక, ఏఈవోలు నరేశ్, శ్యామ్‌కుమార్, రైతులు పాల్గొన్నారు.

ఆలయాల అభివృద్ధికి ప్రభుత్వం కృషి



పూజలు చేస్తున్న సుజిత్‌రావు

మల్లాపూర్: ఆలయాల అభివృద్ధికి ప్రభుత్వం కృషి చేస్తోందని పీసీసీ సభ్యుడు కల్వకుంట్ల సుజిత్‌రావు అన్నారు. మండలంలోని పాత దాంరాజుపల్లిలోని హనుమాన్ ఆలయంలో మంగళవారం ప్రత్యేక పూజలు చేసి, కొత్తదాంరాజ్‌పల్లిలో నిర్వహించిన శ్రీ ఎల్లమ్మ విగ్రహా ప్రతిష్ఠాపన ఉత్సవాల్లో పాల్గొని మాట్లాడారు. కాంగ్రెస్ నేతృత్వంలో ఏర్పడిన ప్రజాప్రభుత్వం 100రోజుల్లోనే హామీలన్ని అమలు చేసిందన్నారు. రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా పనిచేయాలన్నారు. కార్యక్రమంలో టీ పీసీసీ ఫిషర్మెన్ కమిటీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రుత్త నారాయణ, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు కోమ్ముల చిన్నారెడ్డి, నాయకులు పాల్గొన్నారు.

విద్యుత్ ఉద్యోగులకు ధ్యాన, యోగా శిక్షణ తరగతులు



యోగా చేస్తున్న విద్యుత్ ఉద్యోగులు

జగిత్యాలఅగ్రికల్చర్: విద్యుత్ ఉద్యోగులు చేస్తున్న పనులపై శ్రద్ధ వహించేలా మంగళవారం ధ్యాన్య, యోగా శిక్షణ తరగతులు నిర్వహించారు. ఈ సందర్భంగా లైన్ ఇన్‌స్పెక్టర్ రాజమల్లు ఆధ్వర్యంలో యోగా తరగతులు నిర్వహించి, యోగాతో కలిగే లాభాల గురించి, మనం చేస్తున్న పనుల్లో పురోగతి గురించి వివరించారు. కార్యక్రమంలో జిల్లా విద్యుత్ అధికారులు, విద్యుత్ సిబ్బంది పాల్గొన్నారు.

విద్యార్థులకు అభినందన

ఇబ్రహీంపట్నం: విద్యార్థుల భవిష్యత్ ఉపాధ్యాయులపైనే ఉంటుందని కాంగ్రెస్ పార్టీ కోరుట్ల నియోజకవర్గం ఇంచార్జీ జువ్వాడి నర్సింగరావు అన్నారు. మండలకేంద్రంలోని ఆర్ఆర్ కాన్వెంట్ స్కూల్‌లో గతేడాది ఇండియన్ ఒలంపియాడ్ టాలెంట్ పరీక్షలను చైర్మన్ మధుమతి, ఫార్మర్ చైర్మన్ కిరణ్‌కుమార్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ పరీక్షలో టాపర్లుగా నిలిచిన విద్యార్థులకు మంగళవారం జువ్వాడి నర్సింగరావు నగదును అందజేశారు. అలాగే ఉపాధ్యాయులు కల్లెడ సుదీక్ష, అనుషలకు ఇన్‌స్పైరింగ్ అవార్డులను అందచేశారు. కార్యక్రమంలో నాయకులు జెఎన్ వెంకట్, మాజీ జెడ్పీటీసీలు సునీత, కొక్కు పురుషొత్తం, మాజీ ఎంపీపీ నేరెళ్ల దేవేందర్, కాంగ్రెస్ పార్టీ మండల అధక్షుడు గూడ శ్రీకాంత్‌రెడ్డి, నాయకులు పాల్గొన్నారు.

గురుకులంలో సీట్లు సాధించిన విద్యార్థులు



సీట్లు సాధించిన విద్యార్థులు

ఇబ్రహీంపట్నం: మండలంలోని వేములకుర్తిలో విజయసాయి స్కూల్ కు చెందిన 4వ తరగతి విద్యార్థులు, గురుకులంలో సీట్లు సాధించారు. వర్ధన్, సాత్విక్, తనీష్, భాను, రోహిత్, సచిన్, ఐశ్వర్య, రీయా, మధుర్య సీట్లు సాధించినట్లు పాఠశాల కరస్పాండెంట్ తెలిపారు.

ఘనంగా హనుమాన్ జయంతి



జగిత్యాలరూరల్/జగిత్యాల టౌన్/కోరుట్ల/కోరుట్ల రూరల్/మెట్‌పల్లి/మెట్‌పల్లిరూరల్/పెగడపల్లి/ఇబ్రహీంపట్నం/ కథలాపూర్/సారంగాపూర్/రాయికల్: హనుమాన్ చిన్న జయంతి వేడుకలు మంగళవారం జిల్లా వ్యాప్తంగా ఘనంగా నిర్వహించారు. ఆంజనేయ స్వామి ఆలయాల్లో భక్తులు ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆలయాల్లో అంజన్న స్వాములు మాల విరమణ చేశారు. సాయంత్రం పలు గ్రామాల్లో శోభాయాత్ర నిర్వహించారు.



బండలింగాపూర్ గండి హనుమాన్ ఆలయంలో క్యూలైన్‌లో భక్తులు



కథలాపూర్‌లో ప్రభుత్వ విప్‌కు పూర్ణకుంభ స్వాగతం



శ్రీగుండు ఆంజనేయస్వామికి ఎమ్మెల్యే పూజలు



ఇబ్రహీంపట్నంలో ఎమ్మెల్యే సంజయ్ పూజలు



కోరుట్లలో సీతారాముల కళ్యాణంలో భక్తులు



దుబ్బరాజన్న ఆలయంలో స్వామికి పూజలు



అల్లీపూర్‌లో పూజలు చేస్తున్న భక్తులు

ఓపెన్ జిమ్‌పై పట్టింపు కరువు

- అధికారుల నిర్లక్ష్యం
- ఊడిపోతున్న పరికరాలు
- లక్షలు వెచ్చించి.. లక్షణంగా వదిలేశారు



ధర్మపురిలో ఏర్పాటు చేసిన ఓపెన్ జిమ్‌లో ఊడిపోయిన పరికరం

ధర్మపురి: పట్టణ వాసులకు ఆరోగ్యం కోసం వ్యాయమం చేసుకోవడానికి ఏర్పాటు చేసిన ఓపెన్ జిమ్ నిరుపయోగంగా మారుతోంది. ఓపెన్ జిమ్ నిర్వాహణపై అధికారుల పట్టింపు కరువైంది. జిమ్‌లోని వ్యాయమ పరికరాలు ఊడిపోతున్నప్పటికీ వాటిని పట్టించుకునే వారు కరువయ్యారనే ఆరోపణలున్నాయి. జిల్లా కేంద్రంతో పాటు జిల్లాలోని ప్రతి మున్సిపల్ కేంద్రంలో ఓపెన్ జిమ్‌ను ఏర్పాటు చేయాలని ప్రభుత్వం భావించింది. అందుకు గత మూడేళ్ల క్రితం ధర్మపురి మున్సిపల్ కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో సుమారు రూ.5 లక్షల నిధులతో ఓపెన్‌జిమ్‌ను ఏర్పాటు చేశారు. ఉదయం, సాయంత్రం నిత్యం వందలాది మంది వాకింగ్, వ్యాయామం కోసం మైదానానికి చేరుకుంటారు. వ్యాయమం, దేహదారుఢ్యం కోసం ప్రతి ఒక్కరు జిమ్ చేయడం అలవాటుగా మారింది. అక్కడ ఫ్లాట్ ఫ్లాం సరిగా లేక పోవడంతో పరికరాలు తరుచూ పాడవుతున్నాయి.

ఊడిపోతున్న పరికరాలు..

ఓపెన్‌జిమ్ నిర్వాహణ సక్రమంగా లేక పోవడంతో పరికరాలు ఊడిపోతున్నాయి. నాసిరకమైన పరికరాలు కావడంతో తరుచూ రిపేర్లు వస్తున్నాయనే ఆరోపణలున్నాయి. 6 నెలల క్రితం ఒక పరికరం ఊడిపోగా తిరిగి బిగించలేక పక్కన పడేశారు. నిర్వాహణ లోపంతో జిమ్ అస్తవ్యస్థంగా మారింది. నెలల తరబడి పక్కన పడేసిన పరికరాలను ఇనుప వస్తువుల విక్రయాల కోసం దొంగిలించుకుపోయే అవకాశాలున్నాయి. జిమ్ నిర్వాహణపై సంబందిత అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాల్సిన అవసరం ఉంది.

మధ్యలోనే ఆగిపోయిన జిమ్ ఫ్లాట్‌ఫాం

గతంలో నిర్మించిన జిమ్ సరిగా లేక పోవడంతో వాటిని తొలగించి అదే మైదానం ముందు భాగంలో నూతన జిమ్ ఏర్పాటుకు 5 లక్షల రూ.లతో మరో ఫ్లాట్‌ఫాంను ఏర్పాటు చేసారు. కాని నిర్మించిన పనులకు కాంట్రాక్టర్‌కు ప్రభుత్వం డబ్బులు చెల్లించక పోవడంతో పనులు మధ్యలోనే ఆగిపోయాయనే ఆరోపణలున్నాయి. ఇప్పటికైనా అధికారులు స్పందించి ఓపెన్ జిమ్ పరికరాలకు మరమ్మతులు చేయించి అందుబాటులోకి తీసుకు రావాలని పట్టణ ప్రజలు కోరుతున్నారు.

అందుబాటులోకి తీసుకురావాలి



క్రీడాకారులు, విద్యార్థుల సౌకర్యార్థం ఏర్పాటు చేసిన ఈ జిమ్ ఎంతో మందికి ఉపయోగకరంగా మారింది. కానీ జిమ్ నిర్వాహణ సక్రమంగా లేక పోవడంతో జిమ్ అస్తవ్యస్థంగా మారింది.అధికారులు స్పందించి జిమ్ అందుబాటులోకి తీసుకురావాలి.

– రంగు లక్ష్మీనరహరి

అధికారులు శ్రద్ధ చూపాలి



కళాశాల మైదానంలో ఏర్పాటు చేసిన జిమ్ నిర్వాహణపై అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలి. జిమ్ పరికరం ఊడిపోయి 6 నెలలు గడుస్తున్నా ఇప్పటివరకూ మరమ్మతు చేయించలేదు. జిమ్ పరికరాలను మరమ్మతులు చేయించేందుకు అధికారులు చర్యలు తీసుకోవాలి.

– శ్రీకాంత్‌రెడ్డి

ఉపాధ్యాయ వృత్తి ఎంతో గొప్పది



బాలకిషన్‌ను సన్మానిస్తున్న డీఈవో

జగిత్యాల: ఉపాధ్యాయ వృత్తి ఎంతో గొప్పదని, విద్యార్థులను భావి భారత పౌరులుగా తీర్చిదిద్దే బాధ్యత వారిపైనే ఉంటుందని డీఈవో జగన్మోహన్ రెడ్డి అన్నారు. మంగళవారం ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాల హెచ్ఎం గడ్డం బాలకిషన్ పదవీ విరమణ కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. ఉపాధ్యాయ వృత్తి చేపట్టడం ఎంతో అభినందనీయమని, అన్నింటికన్నా విద్యార్థులను తీర్చిదిద్దడంలో వారికే ఎక్కువ బాధ్యత ఉంటుందన్నారు. కార్యక్రమంలో ఎంఈవో గాయత్రి, నర్సింగ్ కళాశాల ఏవో రాజేందర్, పీఆర్టీయూ అధ్యక్ష, కార్యదర్శులు యాళ్ల అమర్‌నాథ్‌రెడ్డి, ఆనందరావు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

విద్యార్థులకు సన్మానం



విద్యార్థులను సన్మానిస్తున్న గ్రామస్తులు

రాయికల్: మండలంలోని కట్కాపూర్‌లో కాశివేని రాజేందర్ ఆధ్వర్యంలో 15 మంది నిరుపేద విద్యార్థులకు గురుకుల పరీక్షకు శిక్షణ ఇవ్వగా, గురుకులంలో సీటు సాధించిన విద్యార్థులను మంగళవారం గ్రామస్తులు సన్మానించారు. కార్యక్రమంలో మాజీ ముద్దసాని రాజమౌళి, న్యాయవాదులు మల్లేశ్, బట్టు రంజిత్, నాయకులు పాల్గొన్నారు.

కొనుగోళ్లు వేగవంతం చేయాలి



తేమ శాతం పరిశీలిస్తున్న అధికారులు

జగిత్యాలఅగ్రికల్చర్: మండలంలోని నర్సింగాపూర్ ధాన్యం కొనుగోలు సెంటర్‌ను మంగళవారం డీటీసీఎస్ వర ప్రసాద్ పరిశీలించారు. ఈ సందర్భంగా ధాన్యంలో తేమ శాతం పరిశీలించిన అనంతరం ఆయన మాట్లాడుతూ రైతులకు తాగు నీరుతో పాటు ఓఆర్ఎస్ ప్యాకెట్లు అందుబాటులో ఉంచాలని సూచించారు. వర్షాలు పడే అవకాశం ఉన్నందున ధాన్యం తడవకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు. ఆయన వెంట ఏఈవో హరీశ్, జగిత్యాల సింగిల్ విండో సీఈవో గాజంగి వేణు, కేంద్రం నిర్వాహకులు గంగారెడ్డి, తిరుపతి, నవీన్‌కుమార్, రైతులు పాల్గొన్నారు.

బీజేపీ ఓబీసీ జిల్లా కార్యవర్గ సభ్యుడిగా కృష్ణ

కోరుట్ల: బీజేపీ ఓబీసీ మోర్చా జిల్లా కార్యవర్గ సభ్యునిగా పట్టణానికి చెందిన తులసి కృష్ణ నియమితులయ్యారు. ఈ మేరకు జిల్లా ఓబీసీ మోర్చా అధ్యక్షుడు కొక్కు గంగాధర్ మంగళవారం నియామక పత్రం అందజేశారు. తన నియామకానికి కృషి చేసిన ఎంపీ ధర్మపురి అరవింద్, జిల్లా అధ్యక్షుడు సత్యనారాయణ రావు, స్థానిక నాయకులకు తులసి కృష్ణ కృతజ్ఞతలు తెలిపారు.

భక్తులకు సేవ చేయడం అభినందనీయం

జగిత్యాల: హనుమాన్ భక్తులకు సేవ చేయడం అభినందనీయమని, భగవంతుని కృప అందరిపై ఉంటుందని అదనపు కలెక్టర్ దివాకర అన్నారు. హనుమాన్ జయంతిని పురస్కరించుకుని టీఎన్జీవో, ట్రస్మా ఆధ్వర్యంలో మంగళవారం పండ్లు, మజ్జిగ, చల్లని నీరు అందజేశారు. కార్యక్రమంలో జగిత్యాల ఆర్డీవో మధుసూదన్, డీఎల్‌పీవో కనకదుర్గ, టీఎన్జీవో జిల్లా అధ్యక్షుడు బోగ శశిధర్, ట్రస్మా అధ్యక్షుడు వకీల్, తహసీల్దార్లు పాల్గొన్నారు.హనుమాన్ భక్తులకు భారతి హాస్పిటల్ ఆధ్వర్యంలో చల్లని నీరు, మజ్జిగ, అరటిపండ్లు అందించారు.

భక్తులకు మజ్జిగ పంపిణీ

కొండగట్టు: కొండగట్టు అంజన్న జయంతికి వచ్చిన భక్తులకు మంత్రి పొన్నం ప్రభాకర్‌గౌడ్ తండ్రి, స్వర్గీయ పొన్నం సత్యయ్య గౌడ్ జ్ఞాపకార్థం ఆరువేల మజ్జిగను పంపిణీ చేశారు. కరీంనగర్ టవర్ సర్కిల్‌లోని వరసిద్ధి వినాయక సభ్యుల ఆధ్వర్యంలో అన్నదానం చేశారు. కార్యక్రమంలో ముత్యం శంకర్‌గౌడ్, చారి, తాళ్లపెల్లి విక్రమ్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

మద్యం తాగి వాహనం నడిపిన వ్యక్తికి జైలు

జగిత్యాలక్రైం: మద్యం తాగి వాహనం నడిపిన వ్యక్తికి న్యాయమూర్తి నాలుగు రోజుల పాటు జైలుశిక్ష విధించినట్లు ట్రాఫిక్ ఎస్సై రాంచంద్రం తెలిపారు. జిల్లా కేంద్రంలోని హనుమాన్‌వాడకు చెందిన కోండ్ర కల్యాణ్ మద్యం సేవించి వాహనం నడుపగా ట్రాఫిక్ ఎస్సై కేసు నమోదు చేసి నిందితుడిని మంగళవారం కోర్టులో ప్రవేశపెట్టగా న్యాయమూర్తి కల్యాణ్‌కు నాలుగు రోజుల జైలుశిక్ష విధిస్తూ తీర్పునిచ్చారు.

ఘనంగా భీమేశ్వరస్వామి కల్యాణం

జగిత్యాలరూరల్: జగిత్యాల రూరల్ మండలం పొరండ్లలో భీమేశ్వరస్వామి ఆలయంలో మంగళవారం రాత్రి స్వామివారి కల్యాణం అంగరంగ వైభవంగా నిర్వహించారు. అనంతరం భక్తులు ప్రత్యేక మొక్కులు చెల్లించుకున్నారు. అలాగే భీమేశ్వరస్వామికి బుధవారం ఉదయం ఒడి బియ్యాల కార్యక్రమం నిర్వహించనున్నారు.

నడుం బిగించారు.. గుడికట్టారు

- పట్టుబట్టి హనుమాన్ ఆలయ నిర్మాణం
- 24 రోజుల్లో పూర్తి
- నేడు విగ్రహ ప్రతిష్ఠాపన



నిర్మాణం పూర్తయిన ఆంజనేయ స్వామి గుడి

గొల్లపల్లి: ఏళ్లకాలంగా ఆ ఊరు గుడిలేని ఊరుగా మారింది. ఏ ఊరిలో చూసినా గుడి ఉన్నప్పటికీ ఆ గ్రామంలో గుడిలేకపోవడం నేటి తరం వారిని కలిచివేసింది. దీంతో ఊళ్లో గుడి నిర్మాణానికి నడుం బిగించారు. గ్రామస్తులు, దాతల సహకారంతో 24 రోజుల్లో గుడి నిర్మాణం పూర్తి చేసుకుని నేడు విగ్రహ ప్రతిష్ఠాపనకు ముస్తాబైంది. గొల్లపల్లి మండలం భీంరాజ్‌పల్లిలో పూర్వం నుంచి గోపురం ఉన్న గుడి లేదు. పూర్వం గ్రామంలో చిన్న హనుమాన్ విగ్రహం ఓపెన్ ప్లేస్‌లో ఉండటంతో దానికి పందిరి వేసి ఉంచారు. అప్పటి నుంచి ఇప్పటి వరకు స్థలం కొరతతో అలాగే ఉంది. గుడి నిర్మాణానికి స్థలం దొరకపోవడం, చిన్న జనాభా గల ఊరు కావడంతో గుడి నిర్మాణం జరగలేదు. గ్రామానికి చెందిన చింతపంటి తిరుపతిరెడ్డి-శైలజ దంపతులు ఊరిలో గుడి నిర్మించాలని తాము స్థలం అందిస్తామని చెప్పడంతో పాటు, వెంటనే 2014లో పునాది రాయి పడింది. 2016లో గుడి పనులు పూర్తిస్తాయిలో ప్రారంభం కాగా, నిర్మాణం సగం వరకే నిలిచిపోయింది. 8 ఏళ్లుగా గుడి నిర్మాణానికి నోచుకోలేదు. దీంతో గ్రామానికి చెందిన ఒకరు ముందుకువచ్చి తనకు సహకరించాలని చెప్పడంతో గ్రామస్తులందరూ సహాయ సహకారాలు అందించారు. దీంతో మార్చి 24న గుడి పునః నిర్మాణ పనులు చేపట్టి 24 రోజుల్లో గుడి నిర్మాణం పూర్తి చేశారు. గ్రామ పెద్దల సహకారం, గ్రామస్తుల నుంచే కాక పక్క గ్రామాల నుంచి విరాళాలు అందించడంతో గుడి నిర్మాణ పనులు వేగవంతంగా జరిగాయి. స్థల దాత చింతపంటి శైలజ-తిరుపతిరెడ్డి దంపతులు స్థలం, మూలవిరాట్ విగ్రహం అందించడం, కొందరు మిగతా విగ్రహాలు, ఉత్సవ విగ్రహాలు, రూ.వెయ్యి నుంచి రూ.లక్షకు పైగా నగదు విరాళాలు, సామగ్రి ఇచ్చిన వారున్నారు. అందరూ కలిసి గుడి నిర్మాణం పూర్తి చేసి నేటి నుంచి ప్రతిష్ఠాపన ఉత్సవాలు నిర్వహించనున్నారు.

నేటి నుంచి ప్రతిష్ఠాపన ఉత్సవాలు

గ్రామంలో శ్రీ అభయాంజనేయస్వామి ఆలయ విగ్రహ ప్రతిష్టాపనతో నవగ్రహ, నాభిశిల బొడ్రాయి, శ్రీలక్ష్మీ భూలక్ష్మీ విగ్రహాల ప్రతిష్ఠాపన ఈనెల 24న చేపట్టనున్నారు. బ్రహ్మశ్రీ శ్రీ వీరబ్రహ్మేంద్రస్వామి అత్తులూరి బాలశంకరశాస్త్రీ, వాస్తు జ్యోతిష్య పండితులు నాగులమల్యాల వీరచార్యులు విగ్రహ ప్రతిష్ఠాపన మహోత్సవం, పూజా కార్యక్రమాలు చేపడుతున్నారు.

బాధిత కుటుంబాలకు ఎమ్మెల్యే పరామర్శ



బాధిత కుటుంబాన్ని పరామర్శిస్తున్న ఎమ్మెల్యే

సారంగాపూర్: బీర్‌పూర్ మండలంలోని బీర్‌పూర్, నర్సిహులపల్లె గ్రామాల్లోని బాధిత కుటుంబాలను బుధవారం ఎమ్మెల్యే సంజయ్‌కుమార్ పరామర్శించారు. బీర్‌పూర్‌కు చెందిన బద్ది లింగన్న గుడిసె మూడు రోజుల క్రితం కాలిపోవడంతో బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. కుటుంబాన్ని ఆదుకుంటామని హామీ ఇచ్చారు. నర్సింహులపల్లెకు చెందిన సూద వినయ్‌కుమార్ గుండెపోటుతో సౌదీలో మృతిచెంది, మృతదేహం గ్రామానికి చేరడంతో బాధిత కుటుంబాన్ని పరామర్శించి ఓదార్చారు. ఆయన వెంట ఉమ్మడి జిల్లా కేడీసీసీ బ్యాంక్ డైరెక్టర్ ముప్పాల రాంచందర్‌రావు, మాజీ జెడ్పీటీసీ కొల్ముల రమణ, ఎంపీటీసీ సృజనా తదితరులు ఉన్నారు.

ఆంజనేయ స్వామి కృపతో ప్రజలకు మేలు చేకూరాలి



రాఘవపేటలో పూజలు చేస్తున్న విద్యాసాగర్‌రావు

మల్లాపూర్: ఆంజనేయస్వామి కృపతో జిల్లా ప్రజలకు మేలు చేకూరాలని బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్‌రావు అన్నారు. మంగళవారం హనుమాన్ జయంతిని పురస్కరించుకుని మల్లాపూర్ మండలంలోని రాఘవపేటలో నిర్వహించిన హనుమాన్ జయంతి ఉత్సవాల్లో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు తోట శ్రీనివాస్, నాయకులు పాల్గొన్నారు.

విద్యార్థులు ఉన్నత లక్ష్యాలు ఎంచుకోవాలి



నృత్యం చేస్తున్న విద్యార్థినులు

రాయికల్: విద్యార్థులు ఉన్నత లక్ష్యాలు ఎంచుకుని కష్టపడి చదవాలని తహసీల్దార్ ఖయ్యూం అన్నారు. పట్టణంలోని విశ్వశాంతి ఉన్నత పాఠశాల వార్షికోత్సవం మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నిరుపేద విద్యార్థులకు విద్య ఖర్చుల నిమిత్తం కరస్పాండెంట్ మచ్చ గంగాధర్ రూ.15 వేల ఆర్థికసాయం అందజేశారు. అనంతరం విద్యార్థులు చేసిన డ్యాన్స్‌లు ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ లలిత పాల్గొన్నారు.

పాఠశాలలో గ్రాడ్యుయేషన్ డే

రాయికల్: పట్టణంలోని కృష్ణవేణి టాలెంట్ స్కూల్‌లో గ్రాడ్యుయేషన్ డే వేడుకలు మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా చిన్నారులకు సర్టిఫికెట్లు అందజేశారు. విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ వేణుగోపాల్, డైరెక్టర్ తిరుపతిరావు పాల్గొన్నారు.

పాఠశాల వార్షికోత్సవం



విద్యార్థుల సాంస్కృతిక ప్రదర్శన

జగిత్యాలరూరల్: జగిత్యాల అర్బన్ మండలం తిప్పన్నపేట గ్రామ శివారులోని సూర్య గ్లోబల్ స్కూల్ వార్షికోత్సవ వేడుకలు సుమంగళి గార్డెన్స్‌లో మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు పలువురిని ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ బోయినిపల్లి శ్రీధర్‌రావు, డైరెక్టర్లు హరిచరణ్‌రావు, మౌనికరావు తదితరులు పాల్గొన్నారు.

తల్లిదండ్రులను గౌరవించాలి



డ్యాన్స్ చేస్తున్న విద్యార్థులు

జగిత్యాల: తల్లిదండ్రులను, గురువులను విద్యార్థులు గౌరవించాలని మానస పాఠశాల చైర్మన్ రమాదేవి అన్నారు. మంగళవారం మానస స్కూల్‌లో వార్షికోత్సవ వేడుకలు నిర్వహించారు. అనంతరం విద్యార్థులు చేసిన సాంస్కృతిక, జానపద నృత్యాలు, నాటికలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. కార్యక్రమంలో డైరెక్టర్లు హరిచరణ్‌రావు, శ్రీధర్‌రావు, మౌనికరావు పాల్గొన్నారు.